
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
01.03.2025 | పేజీలు : 08
Follow :

# ఎవరి లెక్కలు వారివే..

- గెలుపుపై అందరిలోనూ ఉత్కంఠ
- కొంపముంచనున్న రెండవ ప్రాధాన్యత ఓట్లు
- పెరిగిన బిసి నినాదం,ముగ్గురిలో గెలుపు ధీమా







**గురువారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళి ఎవరికి అంతుపట్టని రీతిలో ఉండడంతో ఎవరికి వారే లెక్కలు వేసుకుంటూ గెలుపు ధీమ వ్యక్తం చేస్తున్నారు.ఈ ఎన్నికల్లో ముఖ్యంగా బీసీ నినాదం బలంగా పెరిగిందన్న వాదనలు లేకపోలేదు .తాను ఎలాగైనా విజయం సాధిస్తాం అన్న ధీమాతో ప్రసన్న హరికృష్ణ ఉండగా, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ముందు నుండే ఆచితూచి వ్యవహరిస్తూ వచ్చాడు.జెపి అభ్యర్థి అంజిరెడ్డి ముఖ్యంగా పార్టీ సిద్ధాంతాలకు, నరేంద్ర మోడీ ప్రభావం ఉంటుందని, తాను చేసిన సామాజిక సేవలు పనిచేస్తాయి అన్న నమ్మకంతో అంజిరెడ్డి తాను విజయం సాధిస్తాం అన్న ధీమాతో ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రులు బండి, కిషన్ రెడ్డి జిల్లా మండలబిజెపి నాయకులు అంజిరెడ్డి గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు.**

సుల్తానాబాద్,ఫిబ్రవరి 28(జనంసాక్షి) : బీఎస్పీ బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ తన బలమైన బీసీ నినాదాన్ని పట్టబద్రుల్లోకి తీసుకువెళ్లడానికి తీవ్ర కృషి చేశారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రసన్న హరికృష్ణ కు ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీలు తోడయ్యారన్న వాదనలు బలంగా వినిపిస్తుంది. దీంతో తాను ఎలాగైనా విజయం సాధిస్తాం అన్న ధీమాతో ప్రసన్న హరికృష్ణ ఉండగా, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ముందు నుండే ఆచితూచి వ్యవహరిస్తూ తన సొంత క్యాడర్ తో పట్టబద్రుల ఎన్రోల్మెంట్ చేయించడమే కాకుండా ప్రచారంలో దూసుకు పోయారు. తాను ప్రచారం చేయడమే కాకుండా తన ప్రైవేట్ వ్యక్తులకు తో కూడా ప్రచారం చేయించడం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా ప్రచారం చేయడం కలిసి వచ్చే అంశంగా లెక్కలు వేసుకుంటున్నారు. అంతేకాకుండా తన విద్య సంస్థల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా తనకు సహకరించారన్న నమ్మకంతో ఉన్నారు. ఇకపోతే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కరీంనగర్లో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ద్వారా కొంత ఉపశమనం కలిగినట్లు నరేందర్ రెడ్డి భావిస్తున్నారు. ఎలాగైనా తానే విజయం సాధిస్తానన్న ధీమాతో నరేందర్ రెడ్డి లెక్కలు వేసుకుంటున్నారు. ఇకపోతే బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ముఖ్యంగా పార్టీ సిద్ధాంతాలకు, నరేంద్ర మోడీ ప్రభావం ఉంటుందని, తాను చేసిన సామాజిక సేవలు పనిచేస్తాయి అన్న నమ్మకంతో అంజిరెడ్డి తాను విజయం సాధిస్తాం అన్న ధీమాతో ఉన్నట్లు తెలుస్తోంది.

మిగతా 2లో..



## పచ్చని చెట్లు తొలగింపు.. పట్టించుకోని అధికారులు

పెద్ద కొడప్గల్ మండలంలో పచ్చని చెట్లు నరికివేతకు గురయ్యాయి. మండల కేంద్రంలోని కాటేపల్లి రోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి గేటు నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఇరువైపులా గత ప్రభుత్వం ఆధ్వర్యంలో నాటిన పచ్చని చెట్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నరికి వేశారు. తీగలకు తగిలే కొమ్మలను తొలగించాల్సింది పోయి మొత్తం చెట్లనే నరికివేయటంతో అటుగా వెళుతున్న ప్రకృతి ప్రేమికులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

– పెద్ద కొడప్గల్ (జనంసాక్షి)



## సమస్యల పరిష్కారం టీబీజీకెఎస్‌తోనే సాధ్యం

- సింగరేణి బొగ్గు గని కార్మిక సమస్యలు పరిష్కరించిన చరిత్ర మాదే
-టీబీజీకేస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 28 (జనంసాక్షి): సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించిన చరిత్ర తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకే చెందుతుందని టీబీజీకేస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో వివిధ యూనియన్లకు చెందిన నాయకులు టీబీజీకెఎస్ సంఘంలో చేరినవారికి యూనియన్ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. గుర్తింపు కార్మిక సంఘంగా 70కి పైగా హక్కులను సింగరేణి కార్మికులకు సాధించడమే కాకుండా కోలిండియాలో లేనివిధంగా 18 అదనపు హక్కులను కారుణ్య నియామకాలు, ప్రమాదవశాత్తు చనిపోతే 20 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ , విధులలో ఉండు చనిపోతే 15 లక్షలు 10 లక్షల ఇంటి రుణానికి వడ్డీ తిరిగి చెల్లింపు, సంక్రాంతి, అంబేద్కర్ జయంతి పిహెచ్డీలు, మహిళా కార్మికులకు ఉద్యోగ అవకాశం, వికలాంగులకు ఉద్యోగ అవకాశం, 1శాతం విద్యుత్

మిగతా 2లో..

## కష్టపడి చదివి ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలి

- 'కృష్ణవేణి వికాస్' జేసీలో వార్షికోత్సవం..
- ఇంటర్ సక్సెస్ ఉన్నత విద్యకు ఓపెన్ ఛాలెంజ్..
- 'ఖని' అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మడత రమేష్..




**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక 'కృష్ణవేణి వికాస్' జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. మార్కండేయకాలనీలోని బృందావన్ గార్డెన్‌లో శుక్రవారం జరిగిన ఈ వార్షికోత్సవానికి గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు .అనంతరం ఏసీపీ రమేశ్ మాట్లాడారు.ఎడ్యూకేషన్ బిల్డ్స్ బ్యూటిఫుల్ లైఫ్ అని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు

మిగతా 2లో..

# 'రంజాన్'కు అన్ని ఏర్పాట్లు చేయాలి

ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ

పండగ మాసం ఏర్పాట్ల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) : ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్లు డి వేణు, జె.అరుణ శ్రీ లతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు.షాపులను 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు.ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని కలెక్టర్ కోరారు.గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ కోసం

మిగతా 2లో..



# ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

**- మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

**- ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) : జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన,ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి లెక్కలు వారివే..

అంతేకాకుండా అంజిరెడ్డికి కేంద్ర మంత్రులు బండి సంజయ్ తో పాటు కిషన్ రెడ్డి బిజెపి రాష్ట్రస్థాయి నేతలతో పాటు జిల్లా మండలబిజెపి నాయకులు అంజిరెడ్డి గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. అదిలాబాద్ మెదక్ నిజాంబాద్ జిల్లాలలో బిజెపి బలమైన ఓట్లు పడతాయి అన్న నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. గెలుపు నాదే నన్న ధీమాతో అంజిరెడ్డి బిజెపి పార్టీ శ్రేణులు లెక్కలు వేసుకుంటున్నట్లు సమాచారం. ఇకపోతే బరిలో నిలిచిన మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ తో పాటు, యాదగిరి శేఖర్ రావు లాంటి వారు కూడా ఓట్లు భారీగానే చీల్చుకున్నారు. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో ముఖ్యంగా త్రిముఖ పోటీలో ఎవరికి లాభం చేకూర్చుతోందో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. రెండవ ప్రాధాన్యత ఓటు విషయంలో త్రి ముఖ పోటీలో ఎవరికి లాభం చేకూర్చుతోందో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. రెండవ ప్రాధాన్యత ఓటు ముఖ్యంగా నరేందర్ రెడ్డి వర్సెస్ ప్రసన్న కుమార్ కు ఎక్కువ గా పోల్ అయినట్లు కనిపిస్తోంది. పట్టభద్రుల ఓట్లు ఎక్కువ శాతం పోల్ కావడంతో ఎవరిని విజయం సాధిస్తుందో వేచి చూడాలి. కాగా ముగ్గురు ఎవరిది మాలో వారు ఉన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు

కథలాపూర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన పి. మల్లికార్జున్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 1,00,000/- రూపాయలు మంజూరు చేపించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కష్టపడి చదివి ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలి

ఏసీపీ మడత రమేష్ సూచించారు.'ఫ్లెడ్గింగ్ ఫెస్ట్-2025' పేరిట చేపట్టిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీకి ఆ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున-రవికుమార్ గురువు,ప్రస్తుత గోదావరిఖని ఏసీపీగా ఉన్నానని రమేశ్ పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రజెంటేషన్స్ అందజేసి ఘనంగా సన్మానించారు.అలాగే ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్‌లో రాష్ట్రస్థాయి మార్కులను సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గురువు చెప్పే పాఠాలు ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు పునాదులు అని తెలిపారు. విద్యార్థి జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే ప్రథమ లక్ష్యం చదువుపై ఫోకస్ పెట్టి అధిక మార్కులు సాధించాలన్నారు. ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని సూచించారు. ఫేర్‌వెల్ ప్రతి విద్యార్థికి మధుర అనుభూతని తెలిపారు.స్టూడెంట్ లైఫ్‌లో ఇలాంటి పార్టీలలో ఎన్నోసార్లు ఆనంద క్షణాలను పొందినట్టు ఆనాటి జ్ఞాపకాలను సభాసాక్షిగా విద్యార్థులతో నెమరు వేసుకున్నారు. ఇంటర్ సక్సెస్ ఉన్నత చదువులకు ఓపెన్ ఛాలెంజ్ అని అన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చి సమాజంలో వారికి గొప్ప పేరు తీసుకురావాలి సూచనలను చేశారు.అనంతరం కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్ ఏసీపీని ఘనంగా శాలువాతో సత్కరించి..ప్రశంసా పత్రాన్ని అందజేశారు.అనంతరం తన గురువు ఏసీపీకి



సాష్టాంగ నమస్కారం చేశారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తాను ఎలాంటి కష్టనష్టాలకైనా సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఆడిపాడి కేరింతలతో మధురఅనుభూతులను సెల్ ఫోన్లలో సెల్ఫీల ద్వారా చిత్రీకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపల్ ఎస్.తిరుపతిరెడ్డి, లెక్చరర్లు, అధిక సంఖ్యలో విద్యార్థులు, పోషక మహాశయులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉపాధ్యాయుడికి సన్మానం

మంథని, (జనంసాక్షి) : 41 సంవత్సరాల రెండు నెలల సర్వీస్ పూర్తి చేసుకుని 61 సంవత్సరాల వయస్సు పూర్తితో పదవి విరమణ పొందుతున్న కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం) ఉపాధ్యాయులు జక్కు సత్యనారాయణమూర్తి ని పాఠశాల ఆవరణలో పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ శోభన్ రావు, సహ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు, పుర ప్రముఖులు తెలంగాణ పద్మశాలి ఉద్యోగ



సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి చిలగాని శ్రీధర్ చేనేత కండువా కప్పి మార్కండేయ దైవం ఫోటోను జ్ఞాపికగా అందించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకుంటూ వారు చేసిన సేవలను కొనియాడారు.

## 'రంజాన్'కు అన్ని ఏర్పాట్లు చేయాలి

– రంజాన్ మాసం ఏర్పాట్ల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మసీదు సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, డి సి ఎస్ ఓ రాజేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, ఏసీపి కృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం టీబీజీకెఎస్‌తోనే సాధ్యం

చార్జీల రద్దు, ఏసీలకు ఉచిత విద్యుత్తు, 34 డెసిగ్నేషన్ల క్యాడర్ స్కీం తదితర వాటిని గుర్తింపు కార్మిక సంఘంగా పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టీబీజీకేస్ యూనియన్ కార్యక్రమాలపట్ల ఆకర్షితులై వివిధ యూనియన్లకు చెందిన నాయకులు, ఎస్ రామచంద్ర రెడ్డి శైలోజు రాకేష్, గడమల్ల సంపత్ కుమార్, జాడి ఫణీంద్ర, బింగి శ్రీకాంత్, సంతోషం, అజయ్, చందర్, కే. సుజిత్, బత్తుల మనోజ్ కుమార్, ఎం. ఉదయ్‌లు యూనియన్‌లో చేరారని తెలిపారు. ఆర్జీ-2 డివిజన్ అయిలీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బేతి చంద్రయ్య, కేంద్ర కమిటీ సభ్యులు సురేందర్, రవితేజ వీకేపీ ఫిట్ కార్యదర్శి వెంకటేష్ ఎస్అండ్‌పిసి నాయకులు శ్రీనివాస్, రమేష్, తిరుపతి, శ్రీనివాస్, రామ్‌చరణ్ , లెనిన్, నారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఈవో జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

### పలువురు నాయకుల ప్రశంసలు

**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండలంలోని తాండూర్ కిచన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి ఆకిడి జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ సంపత్ గౌడ్,మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డిలు అన్నారు.శుక్రవారం మండలంలోని బంజారా ఫంక్షన్ హాల్లో సీఈఓ జైపాల్ రెడ్డి పదవి విరమణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి రైతుకు సేవలు అందించిన సీఈఓ జైపాల్ రెడ్డి పదవి విరమణ పొందడం రైతులకు తీరని లోటన్నారు.తను ఎన్నో సొసైటీలో సీఈఓగా విధులు నిర్వహించి ఎన్నో జిల్లా స్థాయి అవార్డులను సొంతం చేసుకుని మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని,ప్రతి ఊర్లోను ప్రతి రైతును గుర్తుపట్టేవారని,సకాలంలో లోన్లను ఎరువులను అందజేస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టారని.రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఏలాంటి ఇబ్బంది జరగకుండా ఏర్పాట్లను చేస్తూ సకాలంలో వడ్లను విక్రయించే విధంగా జిల్లాలోని ద బెస్ట్ సీఈఓగా విధులు నిర్వహించిన జైపాల్ రెడ్డి పదవి విరమణ పొందడం రైతులకు తీరంలోటని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు,జడ్పిటిసిలు మాజీ సర్పంచులు,సొసైటీ డైరెక్టర్లు,చైర్మన్లు వివిధ మండలాల నాయకులు తదితరులు రైతులు పాల్గొన్నారు.

























# ఘనంగా అన్ని పాఠశాలల్లో నేషనల్ సైన్స్-డే

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి విద్యాసంస్థల్లో శుక్రవారం నేషనల్ సైన్స్-డేను పురస్కరించుకొని కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సైన్స్-డే సందర్భంగా కేక్ కట్ చేశారు. కృష్ణవేణి పాఠశాలలో అనంతరం విద్యార్థులు చేసిన ప్రయోగాత్మకమైన ప్రయోగాలను వీక్షించారు.విజయవంతం చేసిన కృష్ణవేణి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని మంజుల-శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.పెద్దపల్లి గాయత్రి విద్యా నికేతన్ లో సైన్స్ ఎక్స్ పో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన సర్ సి వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త మరియు నోబెల్ బహుమతి గ్రహీత డా. సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. విద్యార్థులు తమ శాస్త్రీయ ప్రదర్శనల ద్వారా ఆవిష్కరణలకు, శాస్త్ర విజ్ఞానానికి గల ప్రాధాన్యతను తెలుసుకునేలా ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కరస్పాం డెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, సదానందం, శ్రీనివాస్, రమేష్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సిరిసిల్ల పెద్దూర్ ఎం,పీ,హెచ్,ఎస్ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం చక్రవర్తుల రమాదేవి,సైన్స్ ఉపాధ్యాయులు రాజమల్లు, రవికుమార్,ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి , లకావత్ ఉమా, బైరి వాణిశ్రీ, కదర్ల కల్పన, నాగులవీణ,నందాల శంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ చంద్రశేఖర్ వెంకట రామన్ ప్రభావాన్ని కనుగొన్నాడని ఆ రోజునే దేశమంతా సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రిన్సిపల్ మాధవి లతారెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ, సైన్స్ ఉపాధ్యాయురాలు మమత ,గిరిజ ,బాలరాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గల గాంధీ స్కూల్లో శుక్రవారం రోజు సర్ సి వి రామన్,సైన్స్ జాతీయ దినోత్సవం, పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాలములైన విజ్ఞాన పరిశోధనలు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు చంద్రకాంత్ తో పాటు రామచంద్రం, దేవరాజు, అంబేద్కర్, రాజు , ఇన, రమ్య, స్వరూప, విద్యార్థులు విద్యార్థినీలు పాల్గొన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగినది. ఇట్టి ఎగ్జిబిషన్ కు కాంప్లెక్స్ ల పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాల విద్యార్థి విద్యార్థులు సందర్శించి కొత్త అంశాలు తెలుసుకోవడం జరిగింది మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి గారు మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి అవకాశం ఉంటుందని శాస్త్రీయ పరంగా అనేక విషయాలు తెలుస్తాయని, పేర్కొన్నారు ఉపాధ్యాయులు దేవేందర్ రావు లక్ష్మణ్ గౌడ్ , వెంకటేష్ ,ఆనందం ,బాల్ లింగం రాజిరెడ్డి, వినీల , ఉమ,స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో బాలిక ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించినట్లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభ రాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నోబెల్ గ్రహీత సి.వి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో, ఉపన్యాసాలతో సైన్స్ యొక్క ప్రాధాన్యతను తెలిపి ప్రదర్శనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నిర్మల, సరిత, ప్రసన్న,సిఆర్‌పిసత్యనారాయణ, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు. సుల్తానాబాద్ మండలంలోనిగర్రేపల్లి మోడల్ స్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపన్యాసాలు, సైన్స్ స్కిట్స్, సైన్స్ రంగోలి, క్విజ్ పోటీ, సైన్స్ మోడల్ ప్రదర్శన, సైన్స్ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని విద్యార్థులు శాస్త్ర,సాంకేతిక విజ్ఞాన రంగాలలో విజయం సాధించే దిశగా అడుగులు వేసి, అనేక సాంకేతిక ఆవిష్కరణలు చేసి ,శాస్త్రవేతలుగా మారి, మోడల్ స్కూల్ గర్రేపల్లి కి, సుల్తానాబాద్ మండలంకి, పెద్దపల్లి జిల్లాకు పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కొండయ్యతో పాటు, ఉపాధ్యాయులు విద్యార్దులను ప్రేరేపించడం జరిగినది. జెడ్పిహెచ్‌ఎస్ అంబేద్కర్ నగర్ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీ పొలాస మల్లేశం ఉపాధ్యాయురాలు సామల రమాదేవి, బయోసైన్ ఉపాధ్యాయురాలు శ్రీమతి రమాదేవి, ఐత సత్యనారాయణ ,గూడూరు రవికుమార్, పర్కాల రవిందర్, సిహెచ్ రమాదేవి విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్‌పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో క్లాస్‌మేట్ క్లబ్,కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. మండల స్థాయి సైన్స్ క్విజ్,డ్రాయింగ్,వ్యాసం మరియు ప్రసంగ పోటీలను నిర్వహించారు.మరియు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కామారెడ్డిలోని క్లాస్‌మేట్ క్లబ్ జిల్లాలో తన కార్యకలాపాలను ప్రారంభించింది.కామారెడ్డి క్లబ్ ప్రిన్సిపాల్ మరియు అధ్యక్షుడు ఎ.రామ్ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.మరియు సైన్స్ రోజువారీ జీవితం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు.శాస్త్రాలు లేని జీవితాన్ని ఊహించలేమని ఆయన పేర్కొన్నారు.మండల స్థాయి క్విజ్ పోటీలో తెలంగాణ మోడల్ స్కూల్,గోపాల్‌పేట,జెడ్‌పిహెచ్‌ఎస్ గోపాల్‌పేట, జెడ్‌పిహెచ్‌ఎస్ మాల్తుమ్మెద,కెజిబివి నాగిరెడ్డిపేట్ విద్యార్థులు పాల్గొన్నారు.క్విజ్ పోటీలో జెడ్‌పిహెచ్‌ఎస్ మాల్తుమ్మెద మొదటి బహుమతిని గెలుచుకుంది మరియు తెలంగాణ మోడల్ స్కూల్,గోపాల్‌పేట రెండవ బహుమతిని గెలుచుకుంది.బహుమతులు మరియు బ్యానర్‌ను క్లాస్‌మేట్ క్లబ్ స్పాన్సర్ చేసింది.మొదటి రెండు పాఠశాలలు పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌లను అందుకున్నాయి.ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ విజేతలను అభినందించారు. తెలంగాణ మోడల్ స్కూల్ సైన్స్ ఫ్యాకల్టీ కృషిని ప్రశంసించారు.

## ఆటోడ్రైవర్‌కి ఆరునెల జైలు.. జరిమాన

**- చిన్నారి మృతికి కారణమైన కేసులో కోర్టు తీర్పు..**



గంభీరావుపేట ఫిబ్రవరి 28(జనంసాక్షి):అతి వేగంగా అటో నడిపి చిన్నారి మృతికి కారణమైన అటో డ్రైవర్, కి ఆరు నెలల జైలు, శిక్షతో పాటు 4100 రూపాయలు జరిమానా విధిస్తూ సిరిసిల్ల అదనపు ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ కావేటి సృజన, శుక్రవారం తీర్పు చెప్పినారని గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్,తెలిపారు. 29 జూన్ 2016 న గంభీరావుపేట మండలం దమనపేట కి చెందిన చిన్నారి గుగులోతు సంజన వయసు 7 సంవత్సరాలు,తన ఇంటి ఎదుట నిలబడి వుండగా గంభీరావుపేట కి చెందిన అటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ అతి వేగంగా వచ్చి సంజన ని ఢీ కొట్టడంతో మరణించినది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ రిమాండ్ కి తరలించారు. కోర్టులో పి.పి. సతీశ్ గౌడ్ వాదించగా, కోర్టు కానిస్టేబుల్ జనార్దన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష విధించారు.

## చివరి ఆయకట్టు నీటిని విడుదల చేయాలి



ముస్తాబాద్ ఫిబ్రవరి 28(జనంసాక్షి): ముస్తాబాద్ మండలం లో మానేరు కాలువ చివరి ఆయకట్టు గ్రామం అయిన తెర్లుమద్ది గ్రామంలోని పంటలకు వారం లో రెండు రోజుల అనగా 48 గంటలు నీరు ఇవ్వాలని ఇరిగేషన్ ఈ.ఈ కార్యాలయం లో కలిసి బైతి నవీన్ వినతిపత్రం ఇచ్చారు.నవీన్ మాట్లాడుతూ తేర్లుమద్ది గ్రామంలోని పంట పొలాలకు నీరు సరిపోక పంట పొలాలు ఎండిపోతుండడంతో మానేరు కాలువ ద్వారా కేవలం 15 గంటలు కూడా నీరు రావడం లేదు కానీ అధికారులు మాత్రం 2 రోజులు నీరు వస్తున్నాయి అని చెబుతున్నారు ఇప్పటికైనా వారంలో రెండు రోజులు అనగా 48 గంటలు నీటిని విడుదల చేయాలని నేటి పారుదల శాఖ ఈఈ కి వినతిపత్రం ఇచ్చాను అని తెలిపారు.

## అనాథ అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం



**పిట్లం,ఫిబ్రవరి28,(జనంసాక్షి)**
మండల పరిధిలోని చిన్న గౌరారం గ్రామానికి చెందిన గైని రాజేశ్వరి అనే అనాథ అమ్మాయికి శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందచేశారు. వివాహ ఖర్చుల నిమితం లైన్స్ క్లబ్ ద్వారా రూ.20వేలు చిల్లర్గి గ్రామానికి చెందిన ఏఎన్ఎం సుశీల రూ.1000 రూపాయలు అందచేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సంజీవ రెడ్డి,కొంతం రాజు,బొర్లం ప్రసాద్ తదితరులున్నారు.

## జిల్లా కార్యదర్శిగా కొమురయ్య



శంకరపట్నం ఫిబ్రవరి 28 (జనంసాక్షి): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశపట్నంకి చెందిన రౌతు కొమురయ్యను ఆల్ ఇండియా బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ భాస్కర్ నియామక పత్రాన్ని అందజేసారు. తన నమ్మకంతో ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పూజ్య జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కొమురంభీం, అబ్దుల్ కలాం లాంటి మహానీయుల ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సేవ చేస్తానని కొమురయ్య పేర్కొన్నారు.



## రైతులను జైలుకు పంపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ముస్తాబాద్(జనంసాక్షి):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులందరూ ఆనందంగా ఉన్నారని, కానీ నేడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు పంపుతోందని ముస్తాబాద్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకుందని సంవత్సరానికి రెండు పంటలకు నీరు, రెండుసార్లు రైతు బంధువు అందించి , రైతు బీమా ఏర్పాటు చేసిందని, మండుటెండల్లో సైతం చెరువులు,కుంటలు,చెక్ డాములు నీటితో కళకళలాడాయని అన్నారు. కాలేశ్వరం నుండి ముస్తాబాద్ మండలం చివరి వరకు వ్యవసాయానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, బిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, కోడె శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కష్టపడి చదివి.. కన్నవారి కలలు సాకారం చేయాలి




**ముస్తాబాద్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని ప్రిన్సిపాల్ కనక శ్రీ విజయ రఘునందన్ పేర్కొన్నారు. ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉన్నత విద్య లో రాణించడం తోనే ఉద్యోగ సాధన జరుగుతుందని దీంతో తల్లిదండ్రుల కలలు సకారం అవుతాయని అన్నారు. వేదికపై విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఇన్చార్జి ప్రిన్సిపల్ సునీత, ఉపన్యాసకులు నర్సింలు, రాజ, కే రాజేశ్వరరావు, సిహెచ్ రాజు, భూక్య ప్రవీణ్, బొప్ప రాజు, నాగారం మహేష్, మురళి, వినీత, లైబ్రరియన్ మంజుల పాల్గొన్నారు.

## శ్రీశైలం సొరంగం సహాయక చర్యల్లో సింగరేణి బృందం..

గోదావరిఖని, జనంసాక్షి: శ్రీశైలం ఎస్ఎల్బీసీ సొరంగం సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సింగరేణి రామగుండం ఏరియా- 1 బృందం జీఎం కార్యాలయం నుంచి బయలుదేరి వెళ్లారు.ప్రమాద ఘటన జరిగిన వెంటనే సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్.బలరాం ఆదేశాల మేరకు రేస్క్యు టీం, ఉద్యోగుల టీంను వెంటనే సహాయక చర్యలలో పాల్గొనటానికి ఆదేశాలు జారీ చేశారు.ఆర్జీ-1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్ అధ్వర్యంలో జీఎం కార్యాలయం నుంచి బస్‌లో శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నల్ వద్దకు బయలుదేరారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జీఎం మాట్లాడుతూ సహాయక పనుల్లో పాల్గొనడానికి వెళుతున్న రామగుండం ఏరియా-1 ఉద్యోగులను ముందుగా అభినందించారు.సహాయక చర్యలలో పాల్గొను ఉద్యోగులు రక్షణతో పనులను నిర్వహించాలని, రేస్క్యు అధికారులు, సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో రేస్క్యు ఆపరేషన్‌లో పాల్గొనాలని తెలిపారు.ఇది ఒక గొప్ప అవకాశమని, ఈ ఆపరేషన్ లో పాల్గొంటున్న వారిని అభినందిస్తూ వారిని ప్రశంశా పత్రంతో అభినందించారు. జీఎం గోపాల్ సింగ్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీనియర్ పీఓ శ్రావణ్‌కుమార్, సంక్షేమ అధికారులు గణేష్, ఇక్బాల్‌షరీఫ్ పాల్గొన్నారు.



# లక్ష్యంతో పయనిస్తేనే విజయం సాధ్యం

### ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన మిమ్ములను వెతుక్కుంటూ వస్తుందని ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్ లో శుక్రవారం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, డిప్లమా పరంపర 2కె 25 (డిప్లమా ఫేర్వెల్) కార్యక్రమానికి ఆయన ముఖ్య ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదివితే కనక సాధించలేని అంటూ ఏదీ ఉండదని ఇప్పుడున్న తరుణంలో టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందని టెక్నాలజీని ఉపయోగించుకుని ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందే విధంగా ప్రయత్నించాలని తద్వారా తమ యొక్క తల్లిదండ్రుల కలలను నెరవేర్చిన వారు అవుతారని అని అన్నారు. అనంతరం డిప్లమా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్, ఏవో సురేష్,రాజిరెడ్డి, చొప్పరి వంశీ, హెచ్ఓడి డాక్టర్ నటరాజన్, హెచ్ ఓ డి ప్రభాకర్ హెచ్ ఓ డి స్వాతి హెచ్ఓడి పద్మిని,చొప్పరి వంశీ తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరువు హత్యలను అరికట్టాలి..

### పీఓడబ్ల్యూ నాయకురాలు లక్ష్మి..



**రామగుండం, జనంసాక్షి:** రోజు రోజుకు సమాజంలో పరువు హత్యలు పెరిగి పోతున్నా యని ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ పరువు హత్యలను వెంటనే అరికట్టాలని. పీఓడబ్ల్యూ నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి డిమాండ్ చేశారు.అంతర్గాం మండల కేంద్రంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ. అంతర్జాతీయ మహిళా ధనోత్సవ సభలు. సమావేశాలు మార్చి 1 నుండి. 8వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నామని. ఈ సమావేహలను విజయవంతం చేయాలనీ ఆమె మహిళలను కోరారు.నేటి సమాజంలో స్త్రీ పురుష సమానత్వం నేటికీ సాధించికలేక పోతున్నామని. అన్ని రంగాలలో మహిళలు రానిస్తున్న వివక్ష మాత్రం కొనసాగుతూనే ఉందని . వీటికి వ్యతిరేకంగా మహిళా లోకం ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.

## శేషజీవితం సుఖసంతోషాలతో గడపాలి




**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** సింగరేణి సంస్థలో సుదీర్ఘంగా విధులు నిర్వహించి విరమణ ఆనంతరం శేషజీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని జీఎం బండి వెంకటయ్య ఆకాంక్షించారు. సివిల్ విభాగంలో జూనియర్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించిన యశ్వంత్ రావు, జీఎం కార్యాలయంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఏం.సీతాపతిలు శుక్రవారం ఉద్యోగ విరమణ పొందుతున్న సంధర్భంగా జిఎం కార్యాలయం నందు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జీఎం ముఖ్య అతిధిగా హాజరై ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేసి మాట్లాడారు. ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డీజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డీజీఎం (సివిల్) ధనుంజయ, డీజీఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, సీనియర్ ఎస్టేట్స్ సునీతా, పర్చేస్ ఎస్ఈ పండరీనాథ్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఏంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, ఫారెస్ట్ అధికారి నవీన్‌కుమార్, డివైపిఎం నల్లివెల్లి వేణుగోపాల్, జీఎం ఆఫీస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## మేరు కులస్తులకు రాయితీ రుణాలిచ్చి ఆదుకోవాలి

**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** మేరు జాతి కులస్తుల జీవనయానం రోజు రోజుకీ కడు దయ నీయంగా మారుతోంది. .ప్రభుత్వం మేరు కులస్తులకు రాయితీపై రుణాలను అందించి ఆదుకోవాలని మేరు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు కీర్తి రాజయ్య మేరు కోరారు.. జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ మేరు కులస్తుడు కీర్తి శంకరయ్య కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిద ప్రాంతాలకు జిల్లాకు చెందిన నాయకులు కీర్తి రాజయ్య, మొలుగూరి అశోక్ ,మొలుగూరి రమేష్ , కీర్తి నవీన్,మాడిశెట్టి లింగయ్య, అరిగెల జితేందర్ , రాపర్తి నర్సింగం, రాపర్తి రమేష్ , వొడ్నాల శ్రీనివాస్,రావుల రవి, గూడెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ

**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ క్రింద తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ టీం ద్వారా తనకి చేస్తామని తెలిపారు.స్పెషల్ టీం లో గైనకాలజిస్ట్ ప్రోగ్రాం అధికారి మహిళా తహసిల్దార్ మహిళా పోలీస్ అధికారి సఖి కన్సల్టెంట్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని అన్నారు.ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లాస్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గోన్నారు.





## సమస్యలు పరిష్కరించండి

**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు నేలకంటి రాము ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ను కలసి ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు వివరించి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్టు కార్మికులకు అండగా ఉంటానని..సమస్యలు సీఎం రేవంత్‌రెడి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని..ఢిల్లీలో ఉన్న ఆర్ఎఫ్‌సీఎల్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, హోటల్ శంకర్, మల్లేష్, రమేష్‌రెడ్డి, ఎరుకల అంజి, దాత శ్రీనివాస్, దూస రాజేష్, జనగామ శ్రీనాథ్, సొల్లు కుమార్, శ్రీనివాస్, తరుణ్, మర్రి కుమారస్వామి, శ్రీనివాస్ ఆనంద్, జస్వంత్, బిక్షపతి, ఫిరోజ్, అని విభాగాల నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవం



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** రామగిరి మండలం ఉప్పర్ల కేసారం గ్రామంలో శుక్రవారం ఘనంగా పౌర హక్కుల దినోత్సవం జరిగింది. జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమాన్ని మండల రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవిశంకర్, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులైన బూడిద సమ్మయ్య, మేకల సురేష్, రామగిరి రమేష్‌లు హాజరై మాట్లాడారు. పౌర హక్కులకు, కుల పరంగా ఎలాంటి ఆటంకం కలిగిన పోలీస్ వారిని గాని, కమిటీ సభ్యులనుగాని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అహమదుల్లా, మల్లేష్. విఆర్ఏలు రాజేశం, రాజు, గ్రామస్తులు గోడిశేలా బాణయ్య, భూక్యా రాజు, గోడిశేలా రవి, సది, రాజేశం, లక్ష్మి, రాధా, భూక్యా రవీందర్ లు పాల్గొన్నారు.

## క్షమాపణ చెప్పిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రాసేనారెడ్డి..

### బీజేపీ పార్లమెంట్ లీగల్‌సెల్ కన్వీనర్ సీతకారి చంద్రశేఖర్..

**గోదావరిఖని, జనంసాక్షి:** బీజేపీ లీగల్‌సెల్..బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం కోర్టు బయట గురువారం ధర్నా నిర్వహించారు.సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రాసేనారెడ్డి క్షమాపణ చెప్పాలని,తనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మీడియా ముందు డిమాండ్ చేశారు.బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ లీగల్‌సెల్ కన్వీనర్ సీతకారి చంద్రశేఖర్, న్యాయవాద పరిషత్ సీనియర్ టీం సభ్యులు గుడికందుల భూమయ్య, హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు రాకం శ్రీధర్, తదితర న్యాయవాదులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో గురువారం రాత్రి 10 గంటలకి సీపీ బార్ అసోసియేషన్ కి వచ్చి కమిటీ ఆధ్వర్యంలో న్యాయవాది చిరంజీవికి జరిగిన అవమానానికి సీఐ క్షమాపణ చెప్పడం జరిగిందని శేఖర్ తెలిపారు.ఇకముందు ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకుంటానని సీఐ హామీ ఇచ్చారు.

# ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి ముందుంటుంది

- ఏరియా రక్షణాధికారి ఎస్. సంతోష్ కుమార్
- చందనపూర్‌లో ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన







**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంటుందని ఏరియా రక్షణాధికారి ఎస్. సంతోష్ కుమార్ అన్నారు. ఆర్జీ-2 ఏరియా వకిల్‌పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా శుక్రవారం చందనపూర్ గ్రామములోని అంగన్వాడీ కేంద్రము (పోస్ట్ ఆఫీస్) వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశానుసారం ఏరియా రక్షణ అధికారి ముఖ్య అతిదిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంతుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చందనపూర్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ మహిపాల్, పర్యావరణ అధికారి కొత్తుర్ సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం నల్లివెల్లి వేణుగోపాల్, ప్యారా మెడికల్ సిబ్బంది, చందనపూర్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో కీలకం సైన్స్ అండ్ టెక్నాలజీ

**యైటీంక్లయిన్ కాలని ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** అభివృద్ధిలో సైన్స్ అండ్ టెక్నాలజీ అత్యంత కీలకమని పాఠశాల హెచ్ఎం సుధారాణి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పాఠశాల ఆవరణలో చిన్నారులు వివిధ సైన్స్ పరికరాలను తయారు చేసి విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును ముందుగా హెచ్ఎం ప్రారంభించి మాట్లాడారు. చిన్ననాటి నుండే విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా సైన్స్, సాంకేతికత, సమాజాల మధ్య గల అవినాభావ సంబంధాల గురించి సంక్లిష్టంగా ఆలోచించగలగాలన్నారు. అంతేకాకుండా శాస్త్ర-సాంకేతిక రంగాల్లో మరిన్ని పరిశోధనలను ప్రోత్సహిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యతోపాటు, మానవీయ విలు వలను కూడా విద్యార్థుల్లో పెంపొందించే విద్యా విదానం చాలా అవసరమన్నారు. సైన్స్ విభాగంలో తొలి నోబెల్‌ను భారతదేశానికి చెందిన సీవీ రామన్ అందు కున్నారని, అందుకే ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఎన్నో వినూత్న కార్యక్ర మాలతో ఘనంగా వేడుకలను నిర్వహిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నసీ మా బేగం, సంది స్రవంతి, కావ్య, మమ త, శ్వేత, వాసీమా, శృతి, హరిక, సుప్రజ, అనుషా, శ్రావణీ, మాధవీ, రజిత, పీఈటీ అశోక్ పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి



**రాయికల్ ఫిబ్రవరి28 (జనంసాక్షి):** ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని జగిత్యాల జిల్లా డిఆర్డీవో రఘువరన్ అన్నారు. శుక్రవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న ఫారం ఫండ్, హరితవనాలు,నర్సరీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కూలీలను గ్రూపుల వారిగా పిలిచి మస్టర్ రోల్ కాల్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరి డిమాండ్ తీసుకొని పని కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో 50 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులకు వచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని పని ప్రదేశంలో కూలీలకు కనీస వసతులు కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవికాలం దృష్ట్యా పని ప్రదేశంలో త్రాగు నీరు, నీడతో పాటు అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. నర్సరీలలో మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో దివ్య, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ,టెక్నికల్ అసిస్టెంట్ వీణారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, కారోబార్ ప్రశాంత్, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన 50 సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించి వాటి గురించి వివరించారు. హెచ్ఎం కే గణేష్ మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాధాన్యతని,సర్ సివి రామన్ సైన్స్ కి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ శైలజ, ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, రఫీయుద్దీన్, నందిని, త్రివేణి, కరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేత కార్మికులకు ఉపాధి కల్పించి సమస్యలు పరిష్కరించాలి

- టెక్స్ టైల్ పార్కులో మూతబడ్డ పరిశ్రమలు తెరిపించాలి



**సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** :సిరిసిల్లలోని టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ జిల్లా కలెక్టర్‌తో కలిసి కలెక్టర్ కార్యాలయంలో సిరిసిల్ల వస్త్ర వ్యాపారస్తులు, మ్యాక్స్ సంఘాల ప్రతినిధులు , టెక్స్ టైల్ పార్క్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోడం రమణ ఆధ్వర్యంలో సిరిసిల్ల - టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్న పవరూల్మ్ కార్మికులు, అనుబంధ రంగాల కార్మికుల సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. కార్మికుల ఉపాధి, సబ్సిడీ, వర్కర్ టు ఓనర్, త్రిప్ట్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నక్క దేవదాస్ , బెజుగం సురేష్ , బాస శ్రీధర్ , స్వర్గం శేఖర్ పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28,(జనంసాక్షి) :** మండలంలోని గోధుర్ గ్రామంలో గల బస్ స్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన అసద్‌గా స్వంత ఖర్చులతో చాలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అసద్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం కూల్ వాటర్ అందచడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఉచితంగా చల్లని నీటిని అందించడం పట్ల గోధుర్ గ్రామస్తులు అసద్ ను అభినందించారు.

# రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

- వాత్సల్య ఫౌండేషన్ సభ్యులు




**సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**సిరిసిల్లలోని లీలా శిరీష హాస్పిటల్‌లో వేములవాడ పట్టణం నూకలమర్రి గ్రామానికి చెందిన సుంకపాక అనిత అనే గర్భిణీ మహిళకు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉండగా వాత్సల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఫౌండేషన్ సభ్యుడు జిల్లెల్ల కు చెందిన మాట్ల బాలరాజ్ రక్తదానం చేసి ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాత లింగంపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారపు సుధాకర్, మధు, ప్రేమ్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో అలరించిన సైన్స్ మేళ



**సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**సిరిసిల్లలోని రాజీవ్ నగర్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పిల్లలు ఏర్పాటు చేసిన “సైన్స్ మేళా” అందరినీ అలరించింది. సైన్స్ టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పిల్లలు తయారు చేసిన ఇన్నోవేషన్స్ సాంకేతిక పరికరాలు ఒక కొత్త పరిశోధనకు దారి తీస్తాయని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. పిల్లలు తయారు చేసిన కరెంటుతో నడిచే యంత్రాలు లో కాస్ట్ నో కాస్ట్‌తో తయారు చేసిన పరికరాలు ప్రదర్శనకు పెట్టారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా ప్రదర్శనకు వచ్చిన వాళ్లకు అర్థవంతంగా వివరించారుఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురుకులమహిళా డిగ్రీ కళాశాలలో సైన్స్ డే వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల , కామారెడ్డి, మర్కల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల లోని సైన్స్ విభాగాల పర్యవేక్షణలో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ ను,పోస్టర్ ప్రజంటేషన్ ను చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంతో సైన్స్‌ను అనుసంధానించుకోవాలని, కనీస వసతుల మధ్య ఉన్నత ఆవిష్కరణ లను చేసిన నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ జీవితం అందరికీ ఆదర్శం అని తెలిపారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ సి హెచ్ మీన, డా. డి శ్రావణి, కల్చరల్ కో ఆర్డినేటర్ పి సింధూర లతో పాటుగా అధ్యాపక బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు గోపి



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో గల బిజెపి కార్యకర్త దాసరి శ్రీకాంత్‌కు గత నెల ద్విచక్రవాహనంపై వెళ్తుండగా క్రిందపడి గాయాలకు గురికాగా శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పరామర్శించారు. అలాగే నారాయణపూర్ గ్రామంలో శెట్టిపల్లి కిష్టయ్య ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ నుండి పడిపోగా అతనిని కూడా పరామర్శించారు. వారికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం ఇచ్చారు. ఇట్టి విషయాన్ని బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి, బిజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బొమ్మడి స్వామి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి, తంగళ్లపల్లి ఎస్సీమోర్చా అధ్యక్షులు వంశీ, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానుక కుమార్, మండల అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పిట్ల శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు దాసరి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ శాగ అనిల్, బూత్ అధ్యక్షులు పందిళ్ల మధు, నాయకులు ఆకుల సృజన్, ఆకుల సాగర్, దండు సాయి, పిట్ల రాజు, పల్లకొండ శంకర్‌లు పాల్గొన్నారు.

# కేంద్రం మిషన్ శక్తి పతకంపై అవగాహన




**గోదావరిఖని, (జనంసాక్షి):** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గోదావరిఖని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే మహిళా సాధికారత కేంద్రం యొక్క అవగాహన అనగా బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే 'బేటీ బచావో బేటీ పడావో' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మొదలైన అంశాలను గురించి అవగాహన కల్పించారు. మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, మహిళ ల కోసం పని చేసే సఖి (181) సెంటర్ యొక్క సేవలు, వివాహ నమోదు చట్టం, సోషల్ మీడియా అవగాహన, లింగ సమానత్వం ,టోల్ ఫ్రీ నెంబర్స్, బ్యాంకింగ్ ఉపయోగాలు, స్కాలర్షిప్స్,మాదకద్రవ్యాల గురించి అవ గాహన, ఉన్నత విద్య మొదలైన అంశాలను గురించి అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ , అధ్యాపక బృందం, ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య, సోషల్ వర్కర్ శ్రీనివాస్, చైల్డ్ లైన్ సూపర్వైజర్ సంతోష్,కమ్యూనికేట్ ఎడ్యుకేటర్స్ శ్యామల, పాల్గొన్నారు.

# ఏ.ఈ మొగలి పదవి విరమణ



**శంకరపట్నం ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మిషన్ భగీరథ ఏఈగా విధులు నిర్వహించిన బోరగాల మొగిలి శుక్రవారం పదవి విరమణ పొందారు. ఇంతకాలం నీటి సరఫరా విభాగంలో సేవలందించి పదవి విరమణ పొందుతున్న మొగిలిని ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం మిషన్ భగీరథ ఇంట్రా ఉపవిభాగం హుజురాబాద్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి ఆయురారోగ్యాలతో ప్రశాంత జీవితం గడపాలని కోరుకుంటూ వీడ్కోలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ వాసయోద్దీన్ అహ్మద్, గిరీష్ బాబు, సమ్మయ్య, దివ్య, మౌనిక, ల్యాబ్ సిబ్బంది కోటి తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 13 మేకపిల్లలు మృతి



**గంభీరావుపేట ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఓరగంటి వెంకటికి చెందిన మేకల మందపై వీధి కుక్కలు దాడి చేసి 13 మేక పిల్లలను చంపేశాయి. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వెంకటి ప్రభుత్వాన్ని కోరారు.

# చందనాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా షుగర్ బీపీ, ఇతర తదితర రోగములకు పరీక్షలు నిర్వహించి, మందులు ఇచ్చారు. మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య, ఆర్‌జిటు ఏరియా సింగరేణి అధికారి సురేష్ బాబు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో సర్ సివి రామన్ సైన్స్ జాతీయ దినోత్సవం




**గంభీరావుపేట ఫిబ్రవరి 28(జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గల గాంధీ స్కూల్లో శుక్రవారం రోజు సార్ సివి రామన్,సైన్స్ జాతీయ దినోత్సవం, పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాలములైన విజ్ఞాన పరిశోధనలు చేశారు. పిల్లలు చేసిన కొన్ని పరిశోధనలు, గాలి నీరు కాలుష్యం కాకుండా ఎలా నివారించవచ్చు, మరియు కోతులను తరిమి కొట్టే యంత్రాలు, గన్ , ఏటీఎం, ప్రింటర్ మిషన్, సోలార్, వివిధ రకాలైనటువంటి యంత్రాలు తయారుచేసి అవి ఎలా పని చేస్తాయో విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ తో పాటు రామచంద్రం, దేవరాజు, అంబేద్కర్, రాజు , ఇన, రమ్య, స్వరూప పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

- ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :** మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఎంఆర్పిఎస్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ హాజరై మాట్లాడుతూ గ్రామాలలో, మండల కేంద్రాలలో శనివారం ఉదయం మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం జరుపుకోవాలన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రానికి ప్రతి గ్రామం నుండి రావాలని, అంబేద్కర్ చౌరస్తా దగ్గరికి పెద్ద ఎత్తున అమరవీరులకు జోహార్లు, నివాళులర్పించడం జరుగుతుందని లక్ష్మణ్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎస్సీ రిజర్వేషన్లు కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు సోమరాపు శరవిందు, వీర్నపల్లి మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం, ఉపాధ్యక్షులు ముక్క దేవయ్య, ప్రధాన కార్యదర్శి నరేష్, బి. రాజేష్, ముక్క దేవయ్య, టి. నర్సయ్య, జె.దేవయ్య, నాయకులు వద్లూరి రాజు, పాత్తూరి రాజం, ఎం. శంకర్, సతీష్, మధు పాల్గొన్నారు.

# చెక్కు బౌన్స్ కేసులో ఒకరికి ఆరు నెలల జైలు శిక్ష

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రాగుల బాల్‌రెడ్డి అనే వ్యక్తికి శుక్రవారం చెక్కు బౌన్స్ కింద 6 నెలల జైలు శిక్ష, వెంటనే తీసుకున్న నగదు చెల్లించాలని సిరిసిల్ల కోర్టు న్యాయమూర్తి కె. సృజన తీర్పు ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన నంది కిషన్ అనే వ్యక్తి వద్ద బాల్‌రెడ్డి తన అక్కరం నిమిత్తం ఐదు లక్షలు అప్పుగా తీసుకొని 901556, 901557 నెంబర్ గల చెక్కులను ఇచ్చాడు. అనంతరం ఆ చెక్కులను నంది కిషన్ సంబంధిత బ్యాంకులో జమ చేయడంతో అందులో డబ్బులు లేకపోవడంతో చెక్కు బౌన్స్ అయిందని వెంటనే బాధితుడు కోర్టు ద్వారా బాల్‌రెడ్డికి నోటీస్ పంపిన స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించడం జరిగింది. సిరిసిల్ల కోర్ట పూర్తి విచారణ చేపట్టి బాల్‌రెడ్డికి ఆరు నెలల శిక్షతో పాటు వెంటనే నగదు అందజేయాలని తీర్పు వెల్లడించింది.

# అన్నదాతలకు అండగా ఉండి పోరాటం చేస్తాం

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :** మల్కపేట కాలువ పరివాహక రైతులు కాలువ నీళ్ల కోసం చేసే పోరాటానికి మద్దతు ఉంటామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని దేవుని గుట్ట తండాలో ఎండిపోయిన పంట కాలువ, పంట పొలాలను శుక్రవారం మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, తోట ఆగయ్య, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. గత 15 రోజులుగా భూగర్భ జలాలు అడుగంటి, బోరు బావుల్లో నీళ్లు లేక అరిగోస పడుతున్నారని అన్నారు. ఎండుతున్న వరి పొలాన్ని చూడలేక పశువులను మేతకు వదులుతున్న దుస్థితి నెలకొందన్నారు. వెంటనే మిడ్ మానేరు నీటిని మల్కపేటకు పంపింగ్ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ అందె సుభాష్, కొండ రమేష్‌గౌడ్, నాయకులు నమిలికొండ శ్రీనివాస్, గుగులోతు పెంటయ్య, అజ్మీర రాజు నాయక్, అజ్మీర తిరుపతినాయక్, భూక్య ప్రభు, దరవత్ కళ్యాణ్‌లు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఏకగ్రీవ ఎన్నికలు



**కథలాపూర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో విశ్వబ్రాహ్మణ కుల సంఘం ఆధ్వర్యంలో ఎలక్షన్ నిర్వహించడం జరిగింది. ఇట్టి ఈ ఎలక్షన్‌లో అధ్యక్షులుగా బెజ్జరపు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి శ్రీగద్దే శ్రీకాంత్, క్యాషియర్ బెజ్జారపు శివరాం, ఉపాధ్యక్షుడు బెజ్జరపు లక్ష్మి నర్సయ్య, వీడీసీ సభ్యుడు బెజ్జరపు ప్రవీణ్, లను ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గానికి శాలువాలతో సన్మానం చేసి స్వీట్ తినిపించడం జరిగింది.

# ఆర్కిడ్స్ పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఆర్కిడ్స్ పాఠశాలలో శుక్రవారం సైన్స్ లో మొదటి నోబెల్ బహుమతి గ్రహీత డా.సి.వి.రామన్ భౌతిక శాస్త్రం రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ తరగతి నుండి 9వ తరగతి వంకు విద్యార్థిని విద్యార్థులు తమ ఉత్సాహంతో ప్రయోగశాల గదిలో భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలకు,రోబోటిక్ సంబంధించిన ప్రయోగాలు 100కు పైగా చేసి అందరిని అబ్బుర పరిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ అనేది మానవ జీవన మనుగడకు తోడ్పడుతుందని, అలాగే మన నిత్యజీవితంలో ఉపయోగించే పరికరాలు పట్ల పరిశోధన చేయాలని, విద్యార్థి దశ నుండే ఆలోచించడం మొదలుపెడితే భవిష్యత్తులో సైన్స్ పరంగా చాలా అవకాశాలు లభిస్తాయని సూచించారు. అలాగే రోబోటిక్ సంబంధించిన స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి, ఆర్కే గ్రూప్ ఆఫ్ సీఈవో ఎం జైపాల్ రెడ్డి, డైరెక్టర్ సదాశివరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి, అకాడమిక్ ఇంచార్జ్ వసంత, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మేరు కుల వృత్తి చేసుకునేవారికి వసతులు కల్పించాలి

◆ **తాసిల్దార్ సతీష్ రెడ్డి, వినతి పత్రం**



**గాంధారి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** అధునాతనాతనమైన యంత్రాలు (జెయుకెఐ)పై ఉచిత శిక్షణ ఇప్పించి, గుర్తింపు కార్డ్స్ సర్టిఫికేట్స్ ఇప్పించి గుర్తించాలి. గాంధారి మండల కేంద్రంలో మేరు కుల సంఘం సభ్యులు వారి యొక్క డిమాండ్స్ గాంధారి మండల తాసిల్దార్ సతీష్ రెడ్డి, వినతి పత్రం సమర్పించారు. మేరు సంఘం అధ్యక్షులు వీరేందర్, మాట్లాడుతూ..మేరు కుల వృత్తి చేసుకునే ప్రతి ఒక్కరికి 10 లక్షల రూపాయల రుణం నేరుగా ఇప్పించి, మేరు కుల వృత్తి చేసుకునే వారికి పని కల్పించుటకు ప్రభుత్వ పాఠశాలల, సంక్షేమ హాస్టల్స్, తదితర ప్రభుత్వ శాఖల వారికి యునిఫామ్స్ కుట్టంచేపనిని స్థానిక మేరు కులస్థుల సంఘాలవారికి కల్పించాలి. మేరు కులస్తులను బి.సి 'డి' నుండి 'ఎ' జాబితాలోకి మార్చాలి. మేరు కులం సర్టిఫికేట్ పొందిన వారికి పరిశ్రమలకు విద్యుత్ చార్జీలలో సబ్సిడీ 50,0-300. మేరు వృత్తిపై ఆధారపడి జీవిస్తూ 50 సంవత్సరములు నిండిన వారికి రూ. 3,000 నెలసరి ఫించన్ సౌకర్యం కల్పించాలి. మేరు వృత్తిదారులందరికి వ్యక్తిగత మరియు కుటుంబ జీవితభీమ సౌకర్యం కల్పించాలి. మేరు వృత్తి కార్మికులకు బెడ్రూమ్ ఇల్లు కట్టించాలి. మేరు వృత్తికి "వృత్తి కళాకారులు" (ఆర్టిషన్స్) జాతీయ వృత్తి కళాకారుల సంక్షేమ సంస్థలో భాగస్వామ్యం కల్పించాలి. పైన తెలిపిన డిమాండ్స్ నెరవేర్చుకొనుటకై రాష్ట్ర ప్రభుత్వానికి విన్నపించుకునుటకు "మేరు సదస్సు" వేదిక కానున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు ఉపాధ్యక్షులు అన్నవరం రాజు, కోశాధికారి దర్బసు సాయిబాబా, కార్యదర్శి ధరబస్తు స్వామి, తాళ్ల రాజు, నర్సింలు, పాల్గొన్నారు.

# నృత్య ప్రద్శనలతో అలరించిన శిశుమందిర్ విద్యార్థులు



**పిట్లం,ఫిబ్రవరి28,(జనంసాక్షి) :**మండల కేంద్రంలో గల శ్రీసరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినులు మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా శ్రీసద్గురు బండయప్ప సంస్థాన్ మఠం బిచ్కుంద వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన నృత్య ప్రదర్శనలో ద్వితీయ స్థానం సాధించారని,మొత్తం 42పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా,అందులో ద్వితీయ స్థానం పొంది 25 వేల నగదు బహుమతిని గెలుచుకోవడం జరిగింది అని తెలిపారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి దాదిగారి వెంకటరమణా గౌడ్,విద్వత్ సమితి కన్వీనర్ ఉడుగుల రాము,పూర్వ విద్యార్థి పరిషత్ కార్యదర్శి జితేందర్, సలహాసమితి సభ్యులు ఉడుగుల శ్రీకాంత్,ప్రధానచార్యులు బద్రి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే దినోత్సవం

◆ **ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందచేసిన సంఘ సభ్యులు**



**పిట్లం,ఫిబ్రవరి28,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో శుక్రవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావ్‌ను మండల మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందచేసారు.ఈ సందర్భంగా మేరు సంఘం అధ్యక్షుడు కోవూరి శివకుమార్ మాట్లాడుతూ మేరు కులస్థుల న్యాయమైన సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని అన్నారు.మేరు కులస్తులను బీసి డి నుండి బిసి ఎ జాబితాలోకి మార్చాలని అన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతి పత్రాన్ని అందచేశారు.ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి ఎన్నవార్ రమేష్,మేరు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శివ భక్త మార్కండేయ మాల దారుణ పలు సూచనలు గురు స్వామి



**గాంధారి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**గురు స్వామి చిలుక నర్సప్ప,గాంధారి మండల కేంద్రంలోని ఏప్రిల్, మే నెలల్లో జరుగబోయే మార్కండేయ ఆలయ విగ్రహ ప్రతిష్టాపనోత్సవలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గుజరాతి, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, వివిధ రాష్ట్రాలు పర్యటిస్తూ కరీంనగర్ నుంచి గురు స్వామి చిలుక నర్సప్ప, విచ్చేసి మార్కండేయ మాలధారణ పై 21రోజుల పాటు, నియమాలు పాటించాలని పద్మశాలి సంఘా సభ్యలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** :మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ప్రభాకర్ చారి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో ఉన్న మొక్కలు ఎండిపోకుండా సరిపడా ఉదయం సాయంత్రం వేళలో నీటిని అందించాలన్నారు.అలాగే ప్రతిరోజు ఉపాధి హామీ పనులు గ్రామంలో చేపట్టి గ్రామస్తులకు వంద రోజులు పని కల్పించి జీవన ఉపాధికి తోడ్పడాలన్నారు.అలాగే ఉపాధి హామీ కూలీలు సమయానుసారం పాటించి ఉపాధి పనులకు హాజరై ఎండ తగలకముందే పనులు ముగించుకొని వెళ్లాలన్నారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అశోక్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

# ఘనంగా పదవీ విరమణ సన్మానం



**పిట్లం,ఫిబ్రవరి28,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 30సంవత్సరాలుగా,అటెండర్‌గా పని చేస్తూ విశేష సేవలు అందించిన గోరేమియా పదవి విరమణ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవిసింగ్,ప్రధానోపాధ్యాయుడు గణేష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని అన్నారు.అనంతరం దంపతులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ




**పెద్ద కొడప్గల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈకో క్లబ్, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై, పర్యావరణ పరిరక్షణపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సామాజిక సమస్యల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

# సీసీ కెమెరాలతో ఎన్నో ప్రయోజనాలు : ఎస్సై

◆ **పల్లెల్లో ప్రజలకు విస్తృత అవగాహన**



**పిట్లం,ఫిబ్రవరి28,(జనంసాక్షి) :** ప్రస్తుతం రోజురోజుకు సీసీ కెమెరాలు అవసరం పెరుగుతుందని మండల ఎస్సై రాజు అన్నారు.గ్రామాల్లో నేరాల నియంత్రణకు,ప్రజలకు భద్రత కలిగించేందుకు సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి అని అన్నారు.ఇవి ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నేరాల నియంత్రణ గణనీయంగా తగ్గింది అని అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మద్దెల చెరువు గ్రామంలో గ్రామస్థుల సహకారంతో 8సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

# కాటేపల్లిలో ఘనంగా గాథ పూజ





**పెద్ద కొడప్గల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో కొనసాగుతున్న అఖండ హరినామ సప్తహ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం గాథ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ శ్రీ భక్త తుకారం మహారాజ్ రచించిన గ్రంథాలలోని అభంగాలను కీర్తనకార్ ఆలపించి ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం భక్తులు గ్రంథాలను దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. మహా అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సప్తహా అధ్యక్షులు విఠల్ మహారాజ్, భజన మండలి సభ్యులు, గ్రామస్తులు, బంధువులు, పాల్గొన్నారు.